
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:12(1), December: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December 2023
Publication Date:30th December 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.12.20.3.40
www.ijmer.in

# మహబూబ్ నగర్ జిల్లా వ్యవహార భాష - కన్నడ సారూప్యతలు

**రాఘవేంద్ర రావు,**
తెలుగు ఉపన్యాసకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
కూకట్ పల్లి

తెలంగాణ రాష్ట్రములోని పాత జిల్లాలలో విస్తీర్ణంలో మహబూబ్ నగర్ రెండవది. ఇది విస్తృతమైన కన్నడ రాష్ట్ర సరిహద్దును కలిగి ఉంది. అందువలన కన్నడంతో భాషా,సాంస్కృతిక ఆదాన ప్రదానాలు విరివిగా కొనసాగుతున్నవి. ప్రజల వ్యవహారంలో కన్నడధ్వనుల అనుసరణ అనివార్యంగా ఉంటున్నది. ఇది వాక్య నిర్మాణ, వ్యాకరణ రీతులలోనూ చూడవచ్చు. పట్టణజీవనంతో అనుసంధానింపబడని వ్యక్తులలో ఇట్టి లక్షణాలను ఎక్కువగా గమనించవచ్చు. వాటిని పరిశీలించడమే వ్యాసోద్దేశం

**మౌలిక పదాలు**

జానపదం, వాడుక భాష, ధ్వని రూపాలు, పదబంధాలు, జాతీయాలు, ద్రావిడ భాష మొదలగునవి.

## భాషా వ్యవహారం

సాధారణంగా సంభాషకుల భాషా శైలి రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి పుస్తకభాషాశైలి కాగా మరొకటి వ్యవహారభాషారీతి. పుస్తకభాషలో ఒక ప్రామాణికత కనబడుతుంది. వ్యవహారభాష భావవినిమయమే ప్రధాన అవసరంగా కొనసాగుతూంటుంది. ఇది అంతర్గతంగా సంస్కృతిని వాహికగా చేసుకుని ఉంటుంది.భాష ఒక ప్రాంత ప్రజల మనోభావాలను బహిర్గతం చేస్తుంది. అది వారి జీవనాడి. అస్థిత్వం. వ్యక్తులు మాట్లాడుతున్న భాషను బట్టి వారి నివాస ప్రాంతాన్ని అంచనా వేయవచ్చు. భాషా, సంస్కృతులు పొరుగున ఉన్న భాషా సంస్కృతుల ప్రభావానికి లోనవడం అనివార్యం. అట్టి ప్రభావాన్ని మనం మహబూబ్ నగర్ జిల్లా కన్నడ సరిహద్దు ప్రాంతంలో గుర్తించవచ్చు. ఇప్పటికీ మహబూబ్ నగర్ జిల్లా పడమటి దిక్కున ఉన్న నారాయణ పేట, గద్వాల, కోడంగల్ పరిసర ప్రాంతాల్లోని పల్లెటూళ్లలో నివసించే వారి దైనందిన వ్యవహార భాషలో అనేక పదాలు కన్నడ పదాలకు పోలికను కలిగి ఉంటాయి.

వాటిలో కొన్నింటిని పరిశీలిద్దాం.

## వాడుక భాష కన్నడ ఛాయలు

కూన(క) - కూనం(గుర్తు - జ్ఞాపకం)

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.12.20.3.40
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:12(1), December: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December 2023
Publication Date:30th December 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

గొత్తు(క) - గొత్తు (తెలుసు)

సుళ్ళు(క) - సుళ్ళ(అబద్ధం)

ఖరె(క) - ఖరా(నిజం)

బేకు (క)- బేకు (తె) : కావాలి, అవసరం

కొరడి (క)- కొట్టిడి (తె) - : గది

మొళెగళు (క) - మొళలు(తె) - : మేకులు

జొత్తిగె (క) ---- గళు - జొత్తిగలు /జొతికెలు(తె)

వ్యవసాయ పనుల్లో ఎద్దులకు మెడ చుట్టూ కట్టే తాళ్లు.

సండిగె (క) ---- గళు - సండిగెలు - వడియాలు (తె) - కన్నడంలో బహువచనం వాడడం తప్పనిసరి కాదు.

పురసత్తు (క) - పురసత్తు (తె) : విశ్రాంతి /తీరిక

కన్నడ పాదాలకు ము వర్ణకమును చేర్చి పలికే సంప్రదాయం ఇక్కడ ఉన్నది.

ఉదాహరణకు

పూర్తి > పూర (క) > పూరం (తె)

గుర్తు > కూన (క) > కూనం (తె )

అల్లరి > గద్దల (క) > గద్దలం (తె )

**వ్యక్తుల పేర్లలో కన్నడ పదాలు**

హులిగప్ప - ఉలిగప్ప హులి (క) : పులి (తె)

కరి బసప్ప - కరిబసప్ప కరి (క) : నలుపు(తె)

హొన్నమ్మ - ఒన్నమ్మ (కన్నడ గ్రామదేవత)

సొంట చంద్రప్ప - సొంట చంద్రప్ప సొంట (క) : ఒక చేతిని కోల్పోయిన వాడు, (ప్రమాదము వలన గానీ, పుట్టుకచే గానీ ఒకచేతిని కోల్పోవడం లేదా సరిగా వినియోగించుకోక పోవడం )

లొడ్డ మల్లయ్య - లొడ్డమల్లయ్య లొడ్డ (క) : ఎడమ చేతి వాటం

అమ్మ కు బదులుగా అవ్వ అని పిలుస్తారు.

కొన్ని చోట్ల వ్యక్తుల పేర్లలో కన్నడ ఛాయలు కనిపిస్తాయి.

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.12.20.3.40
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:12(1), December: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December 2023
Publication Date:30th December 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

మల్లమ్మ అని పలకడానికి మారుగా మల్లవ్వ అని పిలుస్తారు.

పురుషుల పేర్లలో 'ణ' కారం కనబడుతుంది

రాచణ్ణ, సూగణ్ణ, రామణ్ణ మొదలగునవి

**ధ్వని రూపాలు**

మూర్ధన్య ల,న (ళ, ణ ) ల వినియోగం

కన్నడ భాష ఎక్కువగా వినయోగంలో నున్న ణ,ళ లు ఇక్కడి జనవ్యవహారంలో కనబడుతున్నవి

మధ్యాహ్నం, మధ్యాహ్నం(కాలవాచకం), ----- మద్యాణం

**వర్ణం - పదాలు**

పదాదిలోఒక అచ్చుకు బదులుగా మరొక అచ్చును వాడడం.

ఇ కు మారుగా ఉ రావడం

ఇసుక--- ఉసుక ( కన్నడంలో ఉసుకు )

ఇంగ్లము ( నిప్పు) -- ఉంగ్లము

గెల --- గొలక ( కన్నడంలో - గొలె) గుత్తులు :

కొన్ని కన్నడ పదాలు యథావిధిగా ప్రయోగంలో నున్నవి. కాకపోతే కొన్నిటికి తత్సమాలలో చేరినట్టు ము వర్ణకం చేరుతుంది.

నిర్వాహ (క) పదానికి వేరేమార్గం,అని అర్థం

నిర్వాహ అను పదానికి ము వర్ణకమును చేర్చి నిర్వాహము < నిర్వామ్ గా మార్చుకొని నిర్వాహం లేదు / తప్పదు / అనివార్యం అనే అర్థంలో వినిమయంలో ఉంది.

అలాంటివే

మోడ(క)> మోడము (తె)

ఉషారు > జాగ్రత్త కన్నడలో ఉషారు అంటే జాగ్రత్త.

జాగ్రత్త స్థానిక ప్రయోగం

జర ఉషారు గ ఉండు. (కొంచెం జాగ్రత్త గ ఉండు.)

గొత్తు (క) : జ్ఞాపకం (తె)

గొత్తులేదు = జ్ఞాపకం లేదు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:12(1), December: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December 2023
Publication Date:30th December 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.12.20.3.40
www.ijmer.in

బెళుగు (క) > వెలుగు (తె) :

దీపం బాగా బెళుగుతున్నదా! లేదా?
ఆరతి బెళుగుతున్నారు. వంటి మాటలు ఇక్కడ సహజం.

**భాష - స్థానిక వ్యవహారం**

స్థానికులకు రెండు భాషలు అర్థమవుతాయి. మాట్లాడడంలో ఇబ్బందులున్నా చాలావరకు అర్థం చేసుకుంటారు. రెండు భాషల సంగమ స్థానం కాబట్టి ఒక భాషలోని పదాలు మరొక భాషలోకి , ఒకభాషానిర్మాణం మరొక భాషలోకి ప్రసరిస్తుంది. ఆ విధంగా కన్నడ ప్రభావానికి గురయిన పశ్చిమ తెలంగాణ వాక్య నిర్మాణాలను, జాతీయాలను పరిశీలిద్దాం

**1.వాక్య రూపాలు**

పదాలలో వలే వాక్యాలలో కన్నడ నిర్మాణరూపం పరిశీలించవచ్చు.
ఉదా : వచ్చిన మీన్కి మాట్లాడదాం .
వచ్చాక మాట్లాడుకొందాం అనుటకు బదులుగా పై విధంగా పలుకుతారు.
కన్నడంలో బంద మేలె మాతోడణా , మేలె అను కన్నడ పదానికి మీద అని అర్థం. దాన్ని ఉన్నదున్నట్లు తెనిగించుకుంటారు. అలాగే
ఊరిగె హోగోదిల్లా? (క ) ఊరికి పోయెదిలేదా (తె)

హోగోదిల్లా? అనేదానికి పోయెదిలేదా అని అనువదింపు

మెయి బరువయింది : ఆరోగ్యం బాగాలేదు, సుస్తీ చేసింది అనుటకు బదులుగా దీనిని మాట్లాడతారు. కన్నడంలో మయి భారా ఆగ్యాద అనుదానికి అనువాద రూపమే ఇది.
అలాగే మెయినొప్పులు : ఒళ్ళు నొప్పులు

కన్నడంలో బిడు అను సహాయక క్రియను చేర్చితే పరి పూర్ణార్థక మేర్పడుతుంది. దానికి సమాన పదమయిన విడు / విడువు ఈ ప్రాంతంలో వాడబడుతుంది.
చేసిడ్సిండు (చేసేశాడు)
చెప్పిడిసిండు. (చెప్పేశాడు)
వచ్చిడువు ( వచ్చేయ్ )
ఇట్టి ప్రయోగం ఈ ప్రాంతంలో సాధారణమే.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:12(1), December: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December 2023
Publication Date:30th December 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.12.20.3.40
www.ijmer.in

**2.కొత్త పదబంధాలు**

అగ్గిపెట్టె ను ఖడ్డి పెటిగె / ఖడ్డేబ్బి అంటారు. అంటే పుల్లల పెట్టె అని అర్థం. ఇక్కడి వారు కొడ్డబ్బ అని అనడం గమనించవచ్చు. అంటే ఒక కన్నడ పదం, ఒక తెలుగు పదం కలిసి ఉంటాయి.
సలికె పార సలికె కన్నడ పదం. పార తెలుగు పదం

3.**సంఖ్యా వాచకాలలో**

ఇక్కడ సంఖ్యా వాచకాలలో నూరు వాడుకలో ఉంది. ఇన్నూరు, మున్నూరు మొదలగు రూపాలు . ఇవి ప్రాచీన తెలుగుసాహిత్యంలోనూ ఉన్నాయి.ప్రస్తుతం వందలు అనే మాట ఎక్కువగా వినియోగంలో ఉంది. ఇది కన్నడ తెలుగులు ఏక భాషగా ఉన్ననాటి అవశిష్ట రూపాల్లో ఒకటి కావచ్చునని అనిపిస్తుంది.

**4.జాతీయాలు**

ఆంగ్లభాషలో జాతీయము అన్న పదానికి idiom అనే పదాన్ని వాడుతారు. జాతీయం అనేది జాతి వాడుకలో రూపు దిద్దుకొన్న భాషా విశేషం. ఒక జాతీయంలో ఉన్న పదాల అర్థాన్ని ఉన్నదున్నట్లు పరిశీలిస్తే వచ్చే అర్థం వేరు, ఆ పదాల పొందికతోనే వచ్చే జాతీయానికి ఉండే అర్థం వేరు.ఒక జాతిప్రజల సంభాషణలో స్థిరపడిపోయిన కొన్ని నానుడులు. ఇవి పలకగానే అర్థమైపోయే మాటలు. మనిషి జీవితంలో కంటికి కనిపించేది, అనుభవంలోకి వచ్చేది, అనుభూతిని కలిగించేది ఇలా ప్రతి దాని నుంచి జాతీయాలు పుట్టుకొస్తూనే ఉంటాయి.
సామాన్యంగా జాతీయాలను పని గట్టుకొని ఎవరు పుట్టించరు. అలా పుట్టించినా అవి కలకాలం ప్రజల నోళ్ళలో వుండవు. జాతీయములు ఒక భాషలో సహజంగా పుట్టి ప్రజల నోళ్ళలో నానుతుంటాయి. తరతరాలుగా అలా వాడుకలో వుంటూనే వుంటాయి.

కొన్ని జాతీయాలను సామెతగాను,సామెతలను జాతీయాలు గాను పొరబడుసందర్భాలు ఉండి ఉంటాయి. నిజానికి ఈ రెండు వేరు వేరు.

1.అడ్డగాలు వెయ్యడం (తె) - అడ్డుగాలుహాకు (కన్నడ)

ఏదైనా పనిని చేస్తున్నప్పుడు దానిని నిరుత్సాహ పరుస్తూ మాట్లాడడం , పనికి అడ్డుతగలడం.

2. అణేబారం(తె ) - హాణెయ బరహ్ (క)

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:12(1), December: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December 2023
Publication Date:30th December 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.12.20.3.40
www.ijmer.in

తలరాత, ప్రాప్తం అనే అర్థంలో వాడతారు. కన్నడంలో హణెయబరహ అనే పదం రూపాంతరం చెంది ఇలా మారింది. హణెయబరహ కు నుదుటిరాత అని అర్థం.

3. కొంకల్ సుట్టు మైలారం(తె ) - కొంకణ సుత్తు మైలారక్కె (క)

ఏదైనా పనిని చేయవలసిన రీతిలోకాక సాగదీసి చేయు సందర్భంలో ఈ జాతీయాన్ని వినియోగిస్తారు. దానినే ఇక్కడి తెలుగువారు కొంకల్ సుట్టు మైలారం అని స్థానిక జాతీయంగా వాడుకొంటున్నారు. కర్ణాటకలో , మైలాపుర క్షేత్రానికి వెళ్లేవారు దగ్గరి దారి కాకుండా కొంకణ తీరాన్ని చుట్టుకొని వెళ్లడం జరిగినందున ఈ మాట వాడుకలోకి వచ్చింది. ఇక్కడ కూడా కర్ణాటకలోనే కొంకల, మైలాపుర అనే గ్రామాలు ఉన్నాయి. మైలాపురం లో మల్లయ్య అనే దేవుని గుడి ఉంది. ఇక్కడి తెలుగుప్రజలలో గొల్ల, కురుమలు కొందరికి మైలాపురం మల్లయ్య ఇలవేల్పు. మైలాపురం లోని మల్లయ్యను దర్శించుకోవడానికి నేరుగా కాక కొంకల గ్రామాన్ని చుట్టి రావడం కొంత దూరపు దారి. అందువలన ఈ జాతీయం ఏర్పడింది. దీన్ని ఇక్కడి తెలుగువారు యథాతథంగా వాడతారు..

3. పేగు తీసి మెడకు వెయ్యడం(తె )- కరుళు తెగెదు కొరళిగె హాకిదంతె(క)

ఎవరైనా బంధుత్వాన్ని కలుపుకున్నప్పుడు ఈ మాటనుపయోగిస్తారు. ముఖ్యంగా అల్లుడిని ఉద్దేశించి ఈ జాతీయ ప్రయోగం ఉంది. కూతురినిచ్చి అల్లుడిని చేసుకున్నట్టు అర్థము . తన పేగుబంధమైన బిడ్డను బాధ్యతగా ఎవరికైతే అప్పగిస్తారో అతడినుద్దేశించి ఈ ప్రస్తావన కనబడుతుంది.

4. గుఱ్ఱంమీదొచ్చినట్టు(తె) - కుదిరెమేలె బందంతె(క)
ఏదైనా కార్యక్రమానికి ఆదరాబాదరాగా హాజరయ్యి వచ్చినట్టే వచ్చి వెళ్లే తొందరలో ఉన్న వారి గురించి ఈ జాతీయం వ్యవహరింపబడుతుంది. కుదిరె మేలె బందంతే అంటేనే గుఱ్ఱం మీద వచ్చినట్టు అని అర్థం.

5. కిందామీదా చూడు(తె)- కెళగె మేలె నోడు(క)

అనుమానంగా చూడడమని అర్థం. ఏదైనా నిర్ధారణకు వచ్చు సమయంలో అయోమయంగా, అనిశ్చితంగా అనిపించి అనుమానంగా చూడడం లేదా అంతిమ నిర్ణయానికై కొంత సమయాన్ని తీసుకోవడం.

6.శనగలు తిని చెయ్యి కడుక్కున్నట్లు(తె )- ఖడ్లె తిందు కయి తొళదంతె.(క)

మరొకరికి తెలియకుండా పని పూర్తి చేయడం.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:12(1), December: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd December 2023
Publication Date:30th December 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.12.20.3.40
www.ijmer.in

7.కుద్దలగేడి తనము(తె ) : కుద్దలగేడి తన (క)

అసూయపడడం

8. కూనిల్లా - గొత్తిల్లా (తె-క)

ఇది పూర్తిగా కన్నడ పదాల జాతీయం. కూనిల్ల - గొత్తిల్ల రెండూ కన్నడ పదాలే. గుర్తు, జ్ఞాపకం లేవని అర్థం. ఇలాంటివి మరెన్నో ఈ ప్రాంతంలో వ్యవహారంలో నున్నవి.

**ఉపసంహారము**

ఈవిధంగా ఇక్కడి ప్రాంతపు పల్లె ప్రజల వ్యవహార భాషను పరిశీలించి చూస్తే కన్నడ సారూప్యతలు గోచరిస్తాయి. వీటిలో ఏ భాష ప్రభావం ఏ భాష మీద ఉందో నిరూపించడం కష్టం. కాకపోతే ఏ భాషలో ఎక్కువగా వాడుకలో ఉందో అది ఆ భాషకు చెందినదని అనుకోవడంలో అభ్యంతరం ఉండదు. అందుకని కన్నడ ప్రభావం అనడం కంటే సారూప్యత అని అనుకోవడం జరిగింది. ఇవి రెండూ ద్రావిడ భాషలే కాబట్టి పరస్పరం ప్రభావితాలు అయి ఉండడం సహజమే. వీటిని మరింత లోతుగా అధ్యయనం చేస్తే ద్రావిడ భాష మూలరూపాలను కొన్నింటిని గుర్తించే అవకాశం ఉంది.

**ఆధార గ్రంథాలు**

1. భాషా శాస్త్రం మరోలా ఎంకి - కే.లక్ష్మీనారాయణ శర్మ
2. జానపద గీతెగళు(క) - ఎం. జీవన్.
3. దాక్షిణాత్య సాహిత్యములు - దేశి : జి. నాగయ్య
4. తెలుగు మాండలికాలు మహబూబ్ నగర్ జిల్లా కే. లక్ష్మీనారాయణ శర్మ